674) రామక్రియ

ప॥ ఆతడు సేసేచేత లన్యులు సేయగలరా । జాతుల మనుజులెల్లా సతమయ్యేరా ॥

చ॥ దిక్కులేనివారికెల్లా దేవు డొక్కడే దిక్కు । చిక్కినవారికెల్లా శ్రీపతే గతి ।
తక్కిన అనాథులకు దైవమే రక్షకుడు । యెక్కడా నాతడుండగా నేటి కిక చింత ॥

చ॥ బలిమిలేనివారికి పరమాత్ముడే బలిమి । కలిమిచాలనివారికలిమి హరి ।
యిల నేరనివారికి నిందిరానాథుడే నేర్పు ।వెల నీతనికే విన్నవించు టింతేకాక ॥

**********************************************************************************************************



చ॥ పొందులేనివారికెల్లా బురుషోత్తముడే పొందు । విందును వేడుకయు శ్రీవేంకటేశుడే ।
యెంద రెందరుండినాను యీతడు గలడు మాకు । సందడి నాతడే అన్ని చక్కబెట్టీ బనులు ॥